

విశాలాంధ్ర అనకాపల్లి

ఆదివారం 23, మార్చి 2025

గోవాడ సుగర్స్‌పై సీఎంతో చర్చ

సీఎంను కలిసిన చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-చోడవరం : సహకార రంగంలో రాష్ట్రంలోని చక్కెర మిల్లులు అన్నింటిలో అగ్రగామిగా నిలిచిన గోవాడ సుగర్స్ లో ఇటీవల చోటు చేసుకున్న ఆర్థిక పరిస్థితుల పై సీఎం చంద్రబాబు నాయుడు ను చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కలిసినట్లు తెలియజేశారు. షుగర్ ఫ్యాక్టరీ ని డిస్టలరి గా మార్పు చేయడం కోసం సీఎంను కలిసి వివరించినట్లు వారు తెలియజేశారు.

విద్యుత్ సేవల సిటిజన్ ఛార్టర్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ బి.సత్యనారాయణ

విశాలాంధ్ర-అనకాపల్లి : విద్యుత్ ఫిర్యాదులు కాలపరిమితిలోగా పరిష్కారం కాకపోతే వినియోగదారులకు విద్యుత్ శాఖ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్‌పర్సన్ బి.సత్యనారాయణ స్పష్టం చేశారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో నెహ్రూ యువ కేంద్రం, కన్జ్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల వినియోగదారుల మండలి సహకారంతో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)-ప్రయోజనాలు' అంశంపై శనివారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యుత్ సేవల సిటిజన్ ఛార్టర్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి సేవా లోపం ఉన్నా సీజీఆర్ఎఫ్‌కు వ్యక్తిగతంగా, వాట్సప్ నెం. 94936 81912కు, chrper@apeasternpower.comకు ఈ మెయిల్, పోస్టు ద్వారా లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యుత్ సమస్యలున్న వినియోగదారులు www.apspdcl.in/CGRF1/ వెబ్‌సైట్‌ను సందర్శించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి ఎటువంటి రుసుం లేదని, న్యాయవాది అక్కరలేదన్నారు. సమస్యలున్న వినియోగదారులు సమస్య ఉత్పన్నమైన నాటి నుంచి రెండేళ్లలోపు నిర్దేశిత దరఖాస్తులో వ్రాతపూర్వకంగా సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని, 60 రోజుల్లోపు తీర్పు వెలువడుతుందన్నారు. అయితే దీనికి ముందు 1912కు, క్షేత్ర స్థాయి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసి తిరుగు రశీదులు పొందాలని సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి ఇరువర్గాలను విచారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ గొర్లి మహేశ్వరరావు, సీజీఆర్ఎఫ్ సభ్యులు షైక్ బాబర్, వి.మురళీకృష్ణ, సమాచార హక్కు ఉద్యమకర్తలు కె.శ్రీరామకిషోర్, ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.వి.రామరెడ్డి, శ్రీగౌరీ గ్రంథాలయ అధ్యక్షులు డి.నూకఅప్పారావు, సదస్సు పి.శివశంకర్, సమన్వయకర్త శరడగం శ్రీనువాసరావు(డాన్), కాండ్రేగుల సత్యనారాయణ (ఎఫ్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల వెల్లువ : వ్యక్తిగత విద్యుత్ కనక్షన్లు, బహుళ అంతస్తుల్లోని ప్యానల్ బోర్డుల ఏర్పాటు, కొత్త విద్యుత్ సర్వీస్ కనక్షన్ల దరఖాస్తులను కారణాలను తెలియజేయకుండా తిరస్కరించడం, విద్యుత్ బిల్లింగ్‌లో లోపాలు, కేటగిరీ మార్పు, సరఫరా పునరుద్దరణ, కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో జాప్యం, విద్యుత్ ఓల్టేజీ హెచ్చుతగ్గులు, మీటర్ల, సేవల్లో లోపాలు తదితర విద్యుత్ సమస్యలపై లిఖితపూర్వక విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేశారు.

అభివృద్ధిని అడ్డుకోము... టిడిఆర్‌లకు ఒప్పుకోము

- అధికారుల తీరుపై నిర్వాసితులు ఆగ్రహం

విశాలాంధ్ర-మునగపాక : అనకాపల్లి-అచ్చుతాపురం ఎస్ఈజెడ్ కి పోవు ప్రధాన రహదారి విస్తరణలో నష్టపోతున్న నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణకు నగదు పంపిణీ గా నష్టపరహారం చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్న అధికారులు నేడు టిడిఆర్ లు చెల్లిస్తామంటూ పేపర్ ప్రకటనలపై సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వాసితులు ఆందోళన నిర్వహించి ఎమ్మార్వో ఆదిమహేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఎస్. బ్రహ్మాజీ మాట్లాడుతూ ఎస్ఈజెడ్ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్ట పరిహారం చెల్లించకున్న మంచి మనసుతో నిర్వాసితులు ఇటీవల అధికారులు ఒప్పందంలో తలవంచారని ఆయన అన్నారు. అయితే నగదు పంపిణీ చేస్తామని అధికారులు ఒప్పందం కుదుర్చుకొని సంతకాలు సేకరిస్తే స్థానిక ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ నిర్వాసితులకు నష్టపరిహారంగా టిడిఆర్ బాండ్లు ఇస్తామని గత ఐదు రోజుల కిందట,శనివారం పత్రికల్లో తెల్పడం గెలిపించినందుకు విజయ్ కుమార్ మమ్మల్ని సర్వనాశనం చేసే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతలకు మేలు చేసే నగదు పంపిణీ చేయాలి తెప్పిస్తే వారికి నష్టపరిచే టిడిఆర్ లు పంపిణీ చేయడం అంటే బాధ్యతలను రెచ్చగొట్టడం కాదని ఆయన అన్నారు. ఈ విధంగా వ్యవహరిస్తే రోడ్డు విస్తరణ సహకరించేది లేదని ఆయన అన్నారు. తదనంతరం ఎమ్మార్వో ఆదిమహేశ్వరరావు స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాధ్యతులను కలిసి నగదు రూపేన నష్ట పరిహారం చెల్లిస్తామని ఆనాడు సంతకాలు సేకరించిన మీరు ఎమ్మెల్యే మాట తీరుపై మీరు ఎందుకు స్పందించరు అని బాధితులు ఆయనను ప్రశ్నించారు. బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని ఎమ్మార్వో తెలపడంతో బాధితులు శాంతించారు. అనంతరం అనకాపల్లి ఆర్డీవో ని కలిసి బాధితులు వినతిపత్రం అందజేసి తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ టిడిఆర్ల విషయం అన్నది మాకు సమాచారం లేదని పేపర్లో ప్రకటనలు మీరు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ మీకు ఏ విధంగా నష్టపోకుండా అండగా నిలిచి ప్రభుత్వంతో చర్చించితకు న్యాయం చేస్తారని ఆమె తెలపడంతో నిర్వాసితులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి, మునగపాక గ్రామాలకు చెందిన సుమారు 40 మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

అయితంపూడిలో నాలుగు తాగునీటి చేతి బోర్లు ఏర్పాటు

జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలో అయితంపూడి గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు మరియు గ్రామ పెద్దలు కోరిక మేరకు గ్రామంలో నాలుగు త్రాగునీటి చేతు బోర్లు జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు ఏర్పాటు చేశారు. ఈ నాలుగు బోర్లలో ఒక బోరు పాడి రైతుల కోసం వ్యవసాయ కల్లాల దగ్గర ఏర్పాటు చేశారు. రెండు బోర్లు గ్రామంలో ఇల్లులు దగ్గర, మరో బోరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మరిడి తల్లి ఆలయం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ బోర్లు కు శనివారం జడ్పిటిసి రాంబాబు చేతుల మీదగా బోరు రిగ్గింగ్ ప్రారంభించారు. అనంతరం జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటికి ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో త్రాగునీరు బోర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఒక అయితంపూడి గ్రామంలో కాకుండా బుచ్చయ్యపేట మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు త్రాగు నీటి బోరులు ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామంలో ఎవరికీ ఎటువంటి సమస్య వచ్చిన నావంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా పలు సమస్యలపై తన వంతు ఎంతో కొంత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు, పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, కే.పీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాస్, పి.భీమవరం సర్పంచ్ పి.రామనాయుడు, పొట్టిదొరపాలెం ఉపసర్పంచ్ గుద్దేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో కేసు ఉన్న భూములకు ఆన్‌లైన్‌లో పేర్లు మార్పు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు

గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులను రక్షించే ప్రయత్నం చేస్తున్న ప్రస్తుత రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: తమకు చెందిన రూ.10కోట్లకుపైగా విలువైన భూమికి సంబంధించి కోర్టులో కేసు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో పేర్లు మార్చి, ధృవపత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తుంటే, ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు, గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారని మండలంలోని పీఎల్‌పురం గ్రామానికి చెందిన పదిలం సీతయ్యమ్మ, మేడిశెట్టి సూర్యనారాయణ ఆరోపించారు. కోర్టులో ఉన్న భూమికి జాయింట్ కలెక్టర్ ఆదేశాలను భేఖాతరు చేసి 1బి, ఎల్‌పి నెంబరు, ఖాతా నెంబరు, అడంగల్, పాసుపుస్తకాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీతయ్యమ్మ, సూర్యనారాయణ స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ తమకు చెందిన 14.69 ఎకరాల భూమికి పదిలం వెంకటేశ్వరరావు, పదిలం అప్పన్నబాబు అనే వారు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి కోర్టులో కేసు వేయగా వృద్ధాప్యం వల్ల కోర్టు చుట్టూ తిరగక పోవడం వల్ల ఎక్స్ పార్టీ డిక్రీ పొందారని తెలిపారు. దీనిపై తాను కోర్టును ఆశ్రయించానని, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కోర్టులో ఉన్న భూమి తాలూకు సర్వే నెంబర్లను కోర్టు ఆదేశాలు వచ్చే వరకు హెూల్డ్‌లో రెడ్ మార్క్‌లో ఉంచాలని ఆదేశించారని తెలిపారు. అయితే జాయింట్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేసిన రెవెన్యూ అధికారులు ధృవపత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని తెలిపారు. ఇప్పటి వరకు తమ వద్ద ఒరిజినల్ డాక్యుమెంట్లు, పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయని తెలిపారు. కోర్టులో ఉండగా, జేసి ఆదేశాలను పాయకరావుపేట రెవెన్యూ అధికారులు లెక్క చేయలేదని, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరణ కోరగా స్థానిక తహశీల్దార్ నివేదిక అందజేశారని తెలిపారు. అయితే అందులో కోర్టులో కేసు ఉండగా గతంలో పనిచేసిన తహశీల్దార్ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసినట్లు తెలియజేయలేదన్నారు. గతంలో పనిచేసిన తహశీల్దార్‌ను ప్రస్తుత తహశీల్దార్ రక్షించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాను, వందేళ్ల పైబడిన తన అమ్మమ్మ తరుపున 12ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి న్యాయం చేయాలని మేడిశెట్టి సూర్యనారాయణ కోరారు. తన భర్త నుండి తనకు సంక్రమించిన భూములు వేరొకరు రికార్డులు సృష్టించి భూములు కాజేందుకు చేస్తున్నట్లు విషయం తెలుసుకున్న పదిలం సీతయ్యమ్మ మంచాన పడింది. ఇప్పటికే గత ఐదు రోజులుగా తిండి తినడం మానేసింది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి న్యాయం చేయాలని పదిలం సీతయ్యమ్మ, మేడిశెట్టి సూర్యనారాయణ కోరుతున్నారు.

రెల్లీల రిజర్వేషన్‌ను 3శాతానికి పెంచాలి

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగులకు చెందిన రెల్లి కులస్తులు స్వీపర్లందరూ శనివారం మాడుగుల పంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెల్లి కులస్తులు శుక్రవారం జేఏసీ తీర్మానం ప్రకారం మన జాతి భావి తరాల కోసం తప్పనిసరిగా నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని రెల్లి కులస్తుల తెలిపారు. దీనివల్ల మనకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో మూడు శాతం రిజర్వేషన్ కల్పించాలని రెల్లి కులస్తుల కోరారు. ఈ కార్యక్రమంలో బి.రాజు మాస్టర్, సుబ్బారావు, పోలరాజు, కే.లోవకిశోర్, చిన్నసాయికృష్ణ, రామ్ జగన్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీ కార్యాలయం తరలించొద్దు

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేటలో ఉన్న ట్రెజరీ కార్యాలయాన్ని నక్కపల్లికి తరలించాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబుకు వినతి పత్రం అందజేసి హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, రహీమ్, శ్రీనివాసరావు , గణేష్, నూకరాజు, ప్రసన్నకుమార్, గెద్దం సత్యనారాయణ, అడపా ప్రకాష్, హరికృష్ణ, వీరభద్రరావు, జోగిరాజు, తాతారావు, సత్యనారాయణ, సత్యశ్రీనివాస్, నల్లాల చలపతి, చింతలపు సత్యనారాయణ, యాజ్ఞావల్క శర్మ తదితరులు పాల్గొన్నారు.

కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ కార్యక్రమం

విశాలాంధ్ర-యలమంచిలి : యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ స్కూల్, రైల్వే స్టేషన్ రోడ్డు కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతోందని కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ నక్క వెంకటరమణ రంగా అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టౌన్ ఎస్ఐ కే సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కరాటే టెక్నిక్స్, సెల్ఫ్ డిఫెన్స్ పాయింట్స్ నీవే పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏళ్ళారావు కానిస్టేబుల్, మహిళ పోలీస్ ఆర్.సునీత, ఐ.ప్రీర్థం, స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

విశాలాంధ్ర-మాకవరపాలెం : శనివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా మకవరపాలెం పి హెచ్ సి లో డాక్టర్ ధీరజ్ గారి ఆధ్వర్యంలో ర్యాలీ చేసి మానవహారం నిర్వహించడం జరిగింది. అనంతరం టీబి వ్యాధి లక్షణాలు గురించి తెలిపి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఎం రమేష్, హెచ్ వి ఫ్లోరెక్స్ హెచ్ ఎస్ ప్రభాకర్, ఎస్‌టీఎస్ మూలయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీవిద్య,సుధీర్, ఫార్మసిస్ట్, అక్షా జాస్మిన్, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను మర్యాదగాపూర్వకంగా కలిసిన దొడ్డి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మునగపాక: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్,విశాఖ పశ్చిమ నియోజకవర్గం పెతకంశెట్టి గణబాబుతో కలిసి మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు నారా లోకేష్ ను శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

పి-4 సర్వేపై అవగాహన

విశాలాంధ్ర-నక్కపల్లి : పి-4 సర్వేపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఈ సర్వే వల్ల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు తెలిపారు. శనివారం దోసలపాడు గ్రామంలో పి-4 గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పి-4 సర్వే ప్రతి ఒక్కరూ వారి వివరాలను తెలియపరచాలన్నారు. అనంతరం ప్రపంచ నీటిని దినోత్సవ సందర్భంగా ఫారం పాండ్‌వర్క్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రం విడుదల

విశాలాంధ్ర-యస్.రాయవరం : రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని ధర్మవరం గ్రామంలో అచ్యుత్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 23వ తేదీ ఆదివారం జరిగే ఉచిత కంటి వైద్య శిబిరం సందర్భంగా కరపత్రాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం చేతుల మీదుగా విడుదల చేశారు నిర్వాహకుడు సియ్యాదుల అచ్యుత్‌కుమార్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం ధర్మవరంలోని దుర్గమ్మ అడవి వద్ద హైమా నేత్రాలయం సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సహకారంతో ఈశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుత్రం రామకృష్ణ, ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, పాల సొసైటీ అధ్యక్షులు గేదెల నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుంకర శ్రీను, స్థానిక టిడిపి నాయకులు బండి నాగేశ్వరరావు, కర్రీ భాను, మాజీ ఉప సర్పంచ్ ఎం.రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్, కూలీ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్, కూలీ బకాయిలు చెల్లించాలని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ సత్యవతి డిమాండ్ చేసారు. సిపిఎం పార్టీ చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంలో మండలంలోని చిన బంగారమ్మపాలెం గ్రామంలో శనివారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి ఉపాధి కూలీల సమస్యలన్నీ ఆమె అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి కూలీలకి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు.ఉపాధి కూలీలకి జాబు కార్డులు గాని, వేతన కూలీ పెండింగులు గాని,సమ్మర్ అలావెన్స్ గాని ప్రస్తుత ప్రభుత్వం చెల్లించలేని ఆరోపించారు.గత ప్రభుత్వం ఇంతకుముందు ఇచ్చిన బడ్జెట్ కంటే కూటమి ప్రభుత్వం ఈసారి ఇచ్చిన బడ్జెట్ చాలా తక్కువ బడ్జెట్ కేటాయించారని ఆరోపించారు.దీని వలన ఉపాధి పథకం కూలీలకు అన్యాయం జరిగిందని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి కోటి, ఎర్రయ్య, శంకర్, దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీల ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : అమరవీరుల త్యాగాలకు ఫలితంగా ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ జరిగిందని అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్త శ్రీనివాసరావు అన్నారు శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేట గ్రామములో ఎమ్మార్పీస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్‌డీఏ కోటమి ప్రభుత్వానికి ఎస్సీలు ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఎస్సీల ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ కోసం వర్గీకరణ పోరాటంలో ఉద్యమంలో అమరులైన త్యాగాలకు వారి కుటుంబాలకు అంకితం అన్నారు. ఎస్సీలు ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధత కల్పించడం వల్ల మాదిగలకు మాదిగ ఉప కులాలకు మేలు జరుగుతుందన్నారు అనకాపల్లి జిల్లాలో ప్రతి మండలం నియోజకవర్గ స్థాయిలో వర్గీకరణ విజయోత్సవ త్వరలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు బెన్నావోలు నారాయణమూర్తి, చోడవరం మాదిగ మహిళ నియోజకవర్గ నాయకురాలు, పెదమట్ల నాగమ్మ తదితల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానవాళి భవితకు జల భద్రత అవసరం

విశాలాంధ్ర-రాంబిల్లి : మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారమని లోటస్ పాఠశాల కరెస్పాండెంట్ ఎం.నానాజీ అన్నారు. మండలంలో హరిపురం గ్రామంలోగల లోటస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. హరి పురం గ్రామం, ఎస్ ఈ జెడ్ కాలనీల్లో విద్యార్థులచే నీటి పొదుపు,సంరక్షణపై పలు నినాదాలు చేయిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఎం. నానాజీ మాట్లాడుతూ మానవాళి మనుగడకు నీరే ప్రధానమని, జల భద్రతతోనే భవిత సురక్షితమన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, సరఫరా,పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలానే లక్ష్యంతో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సురేష్, వనజ ,గణపతి, భవానిలతో పాటుగా సుమారు 1000మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాంలో కామ్రేడ్ సత్యనారాయణ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలో రాజాం గ్రామంలో స్వర్గీయ నాగులపల్లి సత్యనారాయణ సంతాప సభ, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మరియు కమ్యూనిస్టు, రైతు సంఘాల నాయకులు, ప్రముఖులు పాల్గొని విగ్రహం ఆవిష్కరించారు. ఈ సంతాప సభలో తాతయ్య బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు విప్లవ ఉద్యమ నాయకులు, ప్రజల పక్షపాతి, కీ?శే?కామ్రేడ్ నాగులపల్లి సత్యనారాయణ నాలుగు దశాబ్దాల పాటు జిల్లాలో ఏజెన్సీ, మైదాన, ప్రాంతాల్లో కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలను, వ్యవసాయ కూలీ కార్మిక ఉద్యమంలోని పీడిత ప్రజల కోసం కృషి చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచి పోయాయి. రాజాం గ్రామ సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేశారు. మంచికి మారుపేరుగా నిలిచి, పేద ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని ఆకస్మికంగా దైవసన్నిధికి చేరిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. శ్రద్ధాంజలి సభకు నేడు జిల్లాల నలుమూలల నుండి కమ్యూనిస్ట్, రైతు సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖలు, అభిమానులు తరలి వచ్చి నివాళాలర్పించారు.

సివిల్ తగాదాల పరిష్కారానికి మండల అధికారులు కృషి

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన సివిల్ ఫిర్యాదులపై ప్రతి శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధికారులు తెలిపారు. మండల స్థాయిలోని తహసిల్దార్ ఎంపీడీవో ఎస్సై ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ ఏర్పాటు చేశారు. శనివారం సమావేశం అయ్యి భూమి సమస్య ఇంటి స్థలాల సమస్యపై ఇచ్చిన ఫిర్యాదాలను ఇరు పక్షాలతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి సూచనలు చేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో తహసిల్దార్ జె రమేష్‌బాబు, ఎంపీడీవో సత్యనారాయణ , ఎస్సై ఏ.విభూషణరావు, ఆర్ఐ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పి.ఎస్ పేట సి.సి రోడ్డును ఎమ్మెల్యే రాజు పరిశీలన

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం-పి.ఎస్.పేట సి.సి.రోడ్డు పనులని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు శనివారం పరిశీలించారు రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకి అందుబాటులో తీసుకురావలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిరపురపు రమేష్, సకురు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేఖా నెంబర్ 06/2025, తేది. 20.03.2025.

గ్రామ పంచాయతీ కార్యాలయము, తిమ్మాపురం.

టెండర్ నోటీసు

అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయతీలో 2025-26 ఆర్థిక సంవత్సరంనకు ఈదిగువ నుదహరించిన షీల్డ్ ప్రకారంగా తేదీ తే 25.03.2025ది మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండరుదారుల సమక్షంలో టెండరు తెరువబడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వ.న.	వివరాలు	చెల్లించవలసిన దరావత్తు
1.	2025-26 ఆర్థిక సంవత్సరంనకు కాంట్రాక్ట్ పద్ధతిపై పారిశుధ్య పనులు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు చెల్లించవలసిన దరావత్తు	3000
2.	2025-26 ఆర్థిక సంవత్సరంలో కాంట్రాక్ట్ పద్ధతిపై నీటి సరఫరా పనులు రిపేర్లు నిర్వహణ మొదలైన పనులు చేయుటకు లేబరు సరఫరా చేయుటకు	3000
3.	2025-26 ఆర్థిక సంవత్సరంలో వీధిలైట్లు నిర్వహణ సిబ్బందిని సరఫరా చేయుటకు	2000

షరతులు :- 1) పై టెండరు వేయువారు ప్రజలచే ఎన్నుకోబడిన వ్యక్తులుగాని, వారి ఇంటి పేరుతో ఉన్నవారి గానీ టెండర్ దాఖలు చేయుటకు అనర్హులు.

2) టెండర్ దాఖలు చేసేవారికి తెలియజేయునగా గ్రామ పంచాయతీకి సరఫరా చేసిన మనుషులకు గ్రామ పంచాయతీ నిర్ణయించిన వేతనములు ఇచ్చే బాధ్యత కాంట్రాక్టులు

3) తిమ్మాపురం గ్రామ పంచాయతీకి కాంట్రాక్టుపై సిబ్బందిని సరఫరా చేయు విషయంలో టెండరు దారులకు అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

4) తిమ్మాపురం గ్రామ పంచాయతీ 2025-26 ఆర్థిక సంవత్సరంలో పనులు చేయుటకు సరఫరా చేయు సిబ్బందికి గ్రామ పంచాయతీలో నిధులు లభ్యతను బట్టి చెక్కు రూపేనా పేమెంట్ చేయబడును. తరుపరి కాంట్రాక్టులే బాధ్యత.

పంచాయతీ కార్యదర్శి

గ్రామ పంచాయతీ-తిమ్మాపురం, ఎస్.రాయవరం మండలం

క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు : పట్టణ సిఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పట్టణ సిఐ కె సతీష్ కుమార్ చెప్పారు. పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐపిఎల్ సీజన్ ప్రారంభం కావడంతో బెట్టింగులు నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రికెట్ బెట్టింగ్ వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేటి నుంచి జరగనున్న ఐపిఎల్ మ్యాచులకు బెట్టింగ్ వేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. లాడ్జీలు, అనుమానిత ప్రాంతాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తామన్నారు. బెట్టింగులు వేసి విలువైన డబ్బు, జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.

ప్రతి నీటిబొట్టును కాపాడుకోవలసిన బాధ్యత గ్రామస్తులది

గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మునగపాక : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండలంలోని తోటాడ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతు పి సత్యనారాయణ భూమిలో నీటికుంట (పంట సంజీవని గొయ్యి)ను తవ్వించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిని సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు ఈ కార్యక్రమం యజ్ఞంలా సాగాలని కోరారు. వేసవిలో నీటి కష్టాల నుంచి గట్టెక్కటానికి ఇటువంటివి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీలక్ష్మి, కూటమి నాయకులు పి.మురళీకృష్ణ, బి.గణేష్, కె.అప్పారావు, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తూటిపాలలో జల దినోత్సవం

విశాలాంధ్ర-మాకవరపాలెం :తూటిపాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జల దినోత్సవం ను జరిపారు. ప్రపంచంలోని 97% నీరు సముద్రాలలో ఉందని కేవలం మూడు శాతం నీరు మాత్రమే తాగడానికి మరియు వ్యవసాయానికి పనికొస్తుందని కాబట్టి జల వనరులను మనము చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని నీటిని వృధా చేయకూడదని ప్రధానోపాధ్యాయులు కోసూరు రాము విద్యార్థులకు వివరించారు. అవసరం ఉన్న మేరకు మాత్రమే నీటిని ఉపయోగించాలని నీటి కొళాయిలు లీకేజీ లేకుండా చూసుకోవాలని ఇంకుడు గుంతలు ఏర్పాటును ప్రోత్సహించాలని తెలియజేశారు.వర్షం నీరు భూమిలో పూర్తిగా ఇంకిపోయేలా చూసుకోవలసిన బాధ్యత రేపటి పౌరులైన మీ అందరి పైన ఉన్నదని చెప్పారు. అనంతరము విద్యార్థులందరూ నీటిని పొదుపుగా వాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోవరాజు సంతోషి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన బోర్డులు

విశాలాంధ్ర-యస్.రాయవరం : రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్ శాఖ అవగాహన బోర్డులు ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ రాయవరం ఎస్సై ఏ .విభూషణరావు ఆధ్వర్యంలో ముఖ్యమైన ప్రాంతాలైన అడ్డు రోడ్డు ధర్మవరం తదితర గ్రామాల్లో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు .మద్యం సేవించి వాహనాల జరిగే ప్రమాదం ఆటోలో అధికమంది ప్రయాణం చేయడం వల్ల ద్విచక్ర వాహనాల సెల్ ఫోన్ తో మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు జరిగే ప్రమాదాలు గురించి వివరించారు.

సోపేరులో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలంలోని సోపేరు గ్రామంలో గల ఎస్డబ్ల్యుసి షెడ్ వద్ద 3వ రోజు శనివారం సంతకవిటి మండల పరిధిలోని 15 మంది పంచాయతీ కార్యదర్శులు, 37 మంది క్లాప్ మిత్రాలకు అందరికీ శిక్షణ జరిగింది. ఎంపిడిఓ వి. శ్రీనివాసరావు, సంతకవిటి ఎంపిడిఓ పలు అంశాల గూర్చి వివరించడం జరిగింది.

కాలుష్యం, రసాయన వ్యర్థాల నుంచి గ్రామాలను కాపాడండి

కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రజలకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-రాంబిల్లి : ఎస్ఈజెడ్‌లోని పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్యం, రసాయన వ్యర్థ జలాల బారి నుంచి గ్రామాలను కాపాడాలని, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆ పార్టీ నేతలతో కలిసి, సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని లోవపాలెం, తోట వీధి, లాలంకోడూరు శివారు ఎరకన్న ఇల్లు, సీతపాలెం గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి. గ్రామాల్లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఈజెడ్‌లో పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కాలుష్యాన్ని గ్రామాల్లోకి వదిలేస్తున్నారని, పరిశ్రమంలోని వ్యర్థ జలాలను కూడా శుద్ధి చేయకుండా, రైతులు పంట పొలాలకు వెళ్లే కాలువల్లోకి వదిలేయడం వలన గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఫార్మా రసాయన వ్యర్థ జలాలు పంట పొలాలు పైకి విడిచిపెట్టడంతో పంట భూములు బీడు భూములుగా మారుతున్నాయని, పశువులకు త్రాగడానికి నీళ్ల లేక, తినటానికి పశుగ్రాసం కూడా కాలుష్య మవ్వడమే కాకుండా భూగర్భ జలాలు కూడా కలుషితమై గ్రామాలలో సురక్షితమైన త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఫార్మా సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతుండగా ఈతరుణంలో, ఇది చాలదన్నట్టుగా

ఈ ప్రాంతంలో అను రియాక్టర్లు ద్వారా విద్యుత్ పవర్ ప్లాంట్లను నెలకొల్పుతామన్న ప్రకటనలతో ప్రజలు భయాందోళనకు గురి చెందుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తక్షణమే స్పందించి ఫార్మా కాలుష్యం నుండి ఈ ప్రాంత ప్రజలకు, నోరులేని మూగజీవాలకు రక్షణ కల్పించాలని, సురక్షితమైన త్రాగునీరు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి దేవుదు నాయుడు, ఎన్ నారాయణరావు, సిహెచ్ రామకృష్ణ, ధోని కాసియా, వై రాము, సిహెచ్ ఇ ల్లనాయుడు, సిహెచ్ చిట్టిబాబు, దావీద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-చోడవరం : ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం చోడవరం సామాజిక ఆసుపత్రి నుండి కొత్తూరు జంక్షన్, ఉషోదయ స్కూల్ విద్యార్థులు మరియు సామాజిక ఆసుపత్రి సిబ్బంది ఉపాధ్యాయులు కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా భారత ప్రభుత్వం అమలుపరుస్తున్న జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారులు మరియు క్షయనివారణ అధికారి ఆదేశాలు మేరకు ప్రజల్లో క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు తెలియజేశారు. భారత ప్రభుత్వం 2025 సంవత్సరంలో క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ఏ వ్యక్తి టీబీ వ్యాధితో ఉండకూడదు మరియు మరణించకూడదు అనే ఉద్దేశంతో. ప్రజలకి ఈ వ్యాధి యొక్క లక్షణాలు గురించి మరియు చికిత్స గురించి అలాగే ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాల గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం క్షయ వ్యాధి ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది టిబి ఓడిపోతుంది మరియు దేశం గెలుస్తుంది వంటి నినాదాలు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో సిహెచ్ సి వైద్యులు, వైద్య సిబ్బంది, టిబి యూనిట్, ఐ సి టి సి సిబ్బంది, మలేరియా యూనిట్, తదితరులు పాల్గొన్నారు.

తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్‌లో పి.చైత్రదీపిక ప్రతిభాప్రదర్శనకు సిద్ధం

విశాలాంధ్ర-నర్సీపట్నం : తైవాన్‌లో మార్చి 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగనున్న తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్స్‌లో నర్సీపట్నంకు చెందిన పి. చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ పోటీలలో పలు విభాగాల్లో పాల్గొనబోతున్న చైత్రదీపిక తన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠనూ, కీర్తినీ సంపాదించేందుకు సిద్ధమవుతోంది. గతంలో 59వ, 60వ, 61వ, 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో పాల్గొని ఇప్పటి వరకు 44 పతకాలను కైవసం చేసుకుంది. ఆమె సాధించిన విజయాలు క్రీడా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. 2023లో చైనాలో జరిగిన 19వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లో

భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి, పెయిర్ స్కేటింగ్‌లో ఆరు దేశాలతో పోటీ చేసి బంగారు పతకాన్ని సాధించింది. ఈ అద్భుత విజయంతో దేశానికి గర్వకారణంగా నిలిచిన చైత్రదీపిక తాజాగా ప్రతిభ ఆధారంగా మరోసారి భారత జట్టుకు ఎంపికైంది. టీమ్ ఇండియన్ రోలర్ స్కేటింగ్ కోచ్ పంచాద సత్యాన్నారాయణ పర్యవేక్షణలో శిక్షణ తో ఈసారి కూడా తైవాన్ ఛాంపియన్షిప్‌లో భారతదేశానికి ఎక్కువ పతకాలు సాధించి దేశానికే కాకుండా రాష్ట్రానికీ, జిల్లాకీ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడా అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు ప్రవాస ఆంధ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆధానీతో జరిగిన సేకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని, ఆధానితో చేసుకున్న సేకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని శనివారం 29 వ డివిజన్ రామకృష్ణానగర్ లో సిపిఎం నిరసన కార్యక్రమం జరిగింది 33వ వార్డు ముచ్చు వాణి చెరువు గట్టు పై విద్యుత్ బిల్లులు దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటువంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఅప్ చార్జీలు, పేరుతో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసిందన్నారు. మరల ఇప్పుడు సేకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సేకి ఒప్పందం రద్దు ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే మరో విద్యుత్ ప్రజా పోరాటంగా మారుతుందని

హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగదంబ నగర కమిటీ సభ్యులు వి.లక్ష్మి. ఆర్.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలకు అన్యాయం చేస్తే పార్టీకి రాజీనామా చేస్తాం

టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు దెక్క ఈశ్వర్‌రావు

విశాలాంధ్ర-వేపాడ : పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసిన నిజమైన నాయకులకు కార్యకర్తలకు అన్యాయం చేస్తే పార్టీకి పార్టీ పదవులకు సభ్యత్వానికి రాజీనామా చేస్తామని శృంగవరపుకోట నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు దెక్క ఈశ్వరరావు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుని నియామకంలో వైసీపీ కార్యకర్తని నియమించి అందలం ఎక్కించారని ఈ క్షేత్ర సహాయకుని నియామకానికి తెలుగుదేశం పార్టీకి చెందిన మండల నాయకులు వర్గ విభేదాలు చూపిస్తూ నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు. కుమ్మపల్లి గ్రామానికి సంబంధించి పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారని ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

పార్టీ కార్యకర్తలకు న్యాయం జరగకపోతే తెలుగుదేశం పార్టీకి పార్టీ పదులకు సభ్యత్వాలకు రాజీనామా చేస్తామని కరాకండిగా చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులకు కార్యకర్తలకు సహకరించినచో వారిని ఉపేక్షించేది లేదని పార్టీ పరంగా చర్యలు చేపడతామని నిజమైన కార్యకర్తలను అండగా ఉండాలని ఆదేశించినప్పటికీ మండలంలో కొందరు నాయకులు ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఇప్పటికైనా కుమ్మపల్లి గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు నియామకంలో నిజమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీనూకాంబిక అమ్మవారి జాతరకు సహకరించండి : జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ వినతి

విశాలాంధ్ర-అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం గౌరవనీయులైన విశాఖ జిల్లా కలెక్టర్, ప్రస్తుతజివిఎంసి ఇంచార్జ్ కమిషనర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాదు శనివారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల రాంబాబు, పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ ఏడాది నూకాలమ్మ పండగలు రాష్ట్ర పండుగ ప్రకటించిన సందర్భంగా అమ్మవారి జాతరకు, కొత్త అమావాస్యకు ఆలయానికి కార్పొరేషన్ ద్వారా పూర్తి సహాయ సహకారం ఆశాఖ ద్వారా అందించాలని వినతి పత్రం సమర్పించారు, విశాఖ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలియజేశారు.

భగత్ సింగ్ రాజ్‌గురు సుఖదేవ్ యువకులు ఆదర్శంగా తీసుకోవాలి :ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-అనకాపల్లి : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో అనకాపల్లిలో భగత్ సింగ్ రాజు గురు సుఖదే వర్ధంతి సందర్భంగా యువకులు దేశభక్తి అలవాటు చేసుకోవాలని ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ కార్యదర్శి ఎం.నూకరాజు మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో యువకులు చెడు వ్యసనాలకు సినిమాలకు సామాజిక మాధ్యమాలకు బానిసలై చెడిపోతున్నారని వీటిని దూరంగా ఉండాలని దేశభక్తి నాయకులలో భగత్సింగ్ రాజ్ గురు సుఖదేవులు ఆదర్శంగా తీసుకోవాలని దేశం కోసం తన ప్రాణాలు 23 సంవత్సరాల్లోనే ఉరికంబన్నీ సైతం ముద్దాడి భారతీయ ముద్దుబిడ్డలను అని ఆయన అన్నారు. విద్యార్థినిలు పై మహిళపై అనేక దాడులు జరుగుతున్నాయి అనేక సంఘటనలు మన జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ నేటికీ కఠిన చర్యలు తీసుకొని వాటిని అదుపు చేయడంలో గంజాయి మత్తు మాదక ద్రవ్యాల ప్రభుత్వాలు విఫలమయ్యే వీటికి బానిసలు విద్యార్థులు యువకులు అనేక దారుణాలకు పాల్పడుతున్నారని వీటిని అరికట్టి బాల సింగ్ రాజ్ గురు సుఖదేవ్ జీవిత చరిత్ర విద్యార్థులకు యువకులకు తెలియజేయాలని దేశభక్తిని విద్యార్థి యువకుల్లో పెంచాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా అనేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ తరుణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయంభూవరం గ్రామాన్ని వెంటనే తరలించాలి

విశాలాంధ్ర-పరవాడ : పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధి మూల స్వయంభూవరం గ్రామాన్ని వెంటనే సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గ్రామంలో పర్యటించారు. మహిళలు వృద్ధులు ఎన్టీపీసీ కాలుష్యం వలన పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మూల స్వయంవరం గ్రామం అత్యంత కాలుష్య కారకమైన గ్రామంగా ఉందని వెంటనే తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు కిడ్నీ, చర్మ, కంటి, ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ గ్రామాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఉప్పు నీటి వలన ఇంటి పై కప్పులు పడిపోతున్నాయని, ఇల్లు నివాసయోగ్యం కాకుండా తయారవుతున్నాయని, వ్యవసాయం నాశనం అవుతోందని, మంచినీరు దొరకడం లేదని ప్రజలు తనకు చెబుతుంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రజల సమస్యలను పట్టించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఆదిలక్ష్మి, పార్వతమ్మ, పద్మ, అప్పల నరసమ్మ, గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన వైసిపి కార్యకర్తల కుటుంబ సభ్యులను గండి రవికుమార్ పరామర్శ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పలు గ్రామాలలో ఇటీవలి మృతి చెందిన వైసిపి కార్యకర్తలు కుటుంబాలను పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవికుమార్ శనివారం పరామర్శించారు. మండలంలోని ఆరిపాక గ్రామం ఎస్ సి కాలనీ లో వైస్సార్సీపీ సీనియర్ కార్యకర్త ధిడ్డం నరసింగరావు పెద్దకర్మ కార్యక్రమంలో మరియు ఎల్లుప్పి గ్రామం మర్రిపాలెం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు తుంపాల రమణ పెద్ద కర్మ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ మాజీ యువజన విభాగం అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్, సబ్బవరం పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బి మహాలక్ష్మినాయుడు, ఎల్లుప్పి సర్పంచ్ ఉగ్గిన నాయుడు, బోడుపలస సర్పంచ్ నేబర్తి శ్రీనివాసరావు, వైస్సార్సీపీ స్థానిక నాయకులు ఎస్ పి రాజు, బండారు రమణ, బిడి బాబు, తుంపాల శివ, తుంపాల సాయి, ధిడ్డం అప్పలకొండ, యడ్ల నాయుడు, అప్పికొండ సత్యనారాయణ, మారేడుపుడి కోటి, గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు.

బోధనా సామగ్రి వితరణ

విశాలాంధ్ర- మాకవరపాలెం: నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సి ఎస్ ఆర్ నిధులతో మాకవరపాలెం భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే బోధనా అభ్యసన సామాగ్రిని శనివారం ప్రదానం చేశారు. ఇటీవల పరవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ సామాగ్రిని మరియు స్పీచ్ థెరపీకి ఉపయోగపడే ఎక్విప్మెంట్ను దానం చేశారు. ఈ సామాగ్రి లో స్పీచ్ ట్రైనర్, ప్లాస్టిక్ మౌల్డెడ్ చైర్స్, పెద్ద జిమ్ బాల్, ఫిజియోథెరపీకి ఉపయోగించే జరుగు చతురస్రాకార అద్దం, వృత్తాకారంలో ఉన్న టేబుల్ (చందమామ ఆకారం) తదితర సామాగ్రిని అందజేశారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి 2 పిఎస్ఎన్ మూర్తి ఆ సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగ బాలలకు ఈ సామాగ్రి ఎంతో సహాయపడుతుందని, దీనిద్వారా పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించవచ్చునని ఆయన పేర్కొన్నారు.మరియు ఈ సామాగ్రిని దివ్యాంగులకు బోధిస్తున్నప్పుడు ఉపయోగించాలని భవిత సెంటర్ ఉపాధ్యాయుని మంగను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి వరలక్ష్మి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

నిమ్మలపాలెం ఎస్డబ్ల్యూపీసీలో శిక్షణ ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర-కొత్తవలస: గ్రామ పంచాయితీల్లో ప్రతి ఇంటినుంచి సేకరించే ఘన వ్యర్థాల నిర్వహణపై కొత్తవలస, ఎల్.కోట, జామి మండలాల పంచాయతీ సెక్రటరీలు, క్లాప్ మిత్రాలు మరియు షెడ్ మిత్రలకు నిమ్మలపాలెం ఎస్డబ్ల్యూపీసీ- లోకల్ ట్రైనింగ్ సెంటర్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాన్ని డిపిఆర్సి డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ బి.ఎస్.కే.ఎన్.పట్నాయక్, ఏమ్పీడీఓ పి.రమణయ్య ఆధ్వర్యంలో శనివారం కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ చేతులమీదుగా ప్రారంభించారు. ఆయా పంచాయితీల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు (ఎస్డబ్ల్యూపీసీ) పూర్తి స్థాయి వినియోగంలోకి వచ్చేందుకుగానూ శిక్షణ ఇచ్చారు. ప్రతిరోజూ గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణలో మరింత అవగాహన కల్పించేందుకు గానూ ఈ శిక్షణ దోహదపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొట్యాడ నిర్మలసాయి, ఈఓపీఆర్డీ శ్రీదేవి, పంచాయతీ సెక్రటరీలు, క్లాప్ మిత్రాలు, షెడ్ మిత్రలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



లక్ష్మీపురం జెడ్పి స్కూల్‌లో చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-చోడవరం : ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాహినీ చారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్ట్‌ల మద్దతుతో) లక్ష్మీపురం జెడ్పి హైస్కూల్ లో శనివారం గ్లేషియర్ సంరక్షణ పై కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణపై ప్రేరణ అందించడానికి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను ప్రోగ్రాం అసోసియేట్ ఎం.సౌజన్య నిర్వహించారు. విద్యార్థులకు గ్లేషియర్ల పరిరక్షణ, నీటి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడం దీని లక్ష్యం. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఛైర్మన్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం సర్పంచ్ భవాని గణపతి సహకారముతో విజయవంతంగా నిర్వహించబడింది.